శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సోమిరెడ్డితో పొంగూరు, అబ్దుల్‌అజీజ్ భేటీ



**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డితో, మాజీ మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్‌లు, ఆదివారం అల్లీపురంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా చంద్రమోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నగర, రూరల్ నియోజకవర్గాలలోకి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు పలు విషయాలను వారు చర్చించుకున్నట్లు సమాచారం. అనంతరం జిల్లా రాజకీయాలపై చాలాసేపు చర్చించడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. ఈ భేటీలో వారితోపాటు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గంటా రవితేజ, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## వైభవంగా గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 21 గురుపూర్ణిమ సప్తాహ మహోతనసవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో కాగడ హారతి, పంచామృతాభిషేకం , శ్రీ సాయి సహస్రనామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా యనమల గోపి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సంధ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయినామ సంకీర్తన, సత్సంగ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, మేనేజర్ పచ్చిపాల వెంకటరమణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## వైభవంగా వేగూరు ఆర్వేటమ్మ జాతర మహోత్సవం



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ ఆర్వేటమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం అంగరంగవైభవంగా జరిగాయి. ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపెట్టి, వీరతాళ్లు, తప్పెట్లు, తాళాల మధ్య ఊరేగింపు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ లేదనకుండా అన్నప్రసాద కార్యక్రమాలను భారీస్థాయిలో నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ ఆర్వేటమ్మ పుష్పాలంకరణ దాతలు దేవళ్ల నందగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, దేవస్థాన పుష్పాలంకరణ దాతలు పడవల సుధాకర్ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ క్యాటరింగ్ అదినేత చంద్రశేఖర్, ఎస్‌ఏఎం క్యాటరింగ్ అధినేత మహేష్, పవిత్ర క్యాటరింగ్ అధినేత పెంచలయ్య, గుణ్ణం జనార్ధన్, ఉదయ్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## యువగళంపై చర్చ



**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు నగర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆదివారం నగర నియోజకవర్గ నాయకులతో మాజీమంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో చేసే కార్యక్రమాలపై చర్చించారు. 3న జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలని నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్ శివప్రసాద్, ముప్పాళ్ళ విజేతరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా, మామిడాల మధు, పనబాక భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**కందుకూరు,జూలై2,ప్రభాతవార్త** శ్రీ శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని శిల్పి శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే సూచించారు.కోవూరు రోడులోని సాయిబాబాను దర్శించుకుని అనంతరం శ్రీశ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని అనంతరం ఉపాలయాలు, విగ్రహాల తయారీని ఆయన పరిశీలించి పలు సూచనలు,సలహాలు చేశారు.ఇప్పటికే పలు కారణాల వల్ల అనుకున్న సమయానికి కాస్త ఆలస్యం జరిగిందని ఇకనుంచి పనులు మరింత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని శిల్పి శ్రీనివాసరావుకు సూచించారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం పెదనట్టు గ్రామానికి చెందిన వాయిల సోమయ్య(44) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వాయిల సోమయ్య రొయ్యల గుంటలు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నాడు. శనివారం సాయంత్రం రొయ్యల మేత వేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి సోమయ్య పడిపోయాడు. ప్రక్క పొలం యజమాని వాయిల వెంకట్రావు చూసి సోమయ్య కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. సోమయ్యను కావలిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. కావలి రూరల్ సిఐ సుమన్ ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యతోనే ఏదైనా సాధించవచ్చు





**వెంకటాచలం జూలై 2 ప్రభాతవార్త** మనకు చివరి వరకు తోడుగా ఉండేది మనతో వచ్చేది,శాశ్వతమైనది ఒక్క విద్య మాత్రమేనని విద్యతో ఏదైనా సాదించవచ్చుని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని సరస్వతి నగర్‌లో ఉన్నఎస్టీలు ట్రెనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మహత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలను జడ్పీ చెర్మన్ అనం అరుణమ్మతో ౽,జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌తో కలిసి ప్రారంభించారు.అనంతరం కాకాణి మాట్లడుతూ పోదలకూరు మండలంలోని మహ్మదాపురానికి చెందిన మంజూరైన గురుకుల పాఠశాలను సరైన భవనాలు లేక ప్రారంబించలేదని ప్రభుత్వ కల్పించిన అవకాశాని సద్వినియోగం చేసుకునేందుకు వెంకటాచలంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను ప్రారంభించామన్నారు.తల్లిదండ్రులు గురుకుల పాఠశాలల వైపు ఎక్కువగా అశక్తి చూపుతున్నారని అన్నిసౌకర్యాలతో ఏర్పాట్లు చేశామన్నారు, విద్యార్ధులు క్రమశిక్షణతో విద్యను అభ్యశించి ఉన్నత చదువులో రాణాంచాలని తెలిపారు.తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకోని రావలని విద్యార్ధులకు మంత్రి కాకాణి సూచించారు, మంత్రి సోంత నిదులతో విద్యార్ధులకు పేట్లు గ్లాసులు,పెట్టెలను విద్యార్ధులకు అందజేశారు.అనంతరం కలెక్టర్ హరినారాయణన్ మాట్లడు మానవ వనరుల అభివృద్ధితోనే నిజమైన అభివృద్ధి సాద్యమని జిల్లా కలెక్టర్ పేర్కోన్నారు.విద్య అనేది కేవలం ఉద్యోగం కోసంమే కాదని,జీవితంలో మనిషి ఎలా ఉండాలో నేర్పేదే విద్యని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ 62 వేల కోట్ల రూపాయలను విద్యభివృద్ధికి విద్యాశాఖ ద్వారా అనేక కార్యక్రమాలకు ఖర్చు చేసిందని తెలిపారు.విద్య వైద్య రంగాలకు పెద్దపీఠ వేస్తూ ప్రభుత్వ అనేక సంస్థలను తీసుకోని వచ్చిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్ధులు అందరు విద్య జౌన్యతం తెలుచుకోని కష్ట పడి చదివి పాఠశాలకు గుచువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోని రావలని సూచించారు. ఈకార్యక్రములో ఎంపిఇ మందా కవిత,జిల్లా బీసి సంక్షేమా అదికారి వెంకటయ్య ఐటిడిఏ పివో రాణిమందా మాదవయ్య కన్వీనర్ కోండలరావు,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని కోరుకుంటున్నారు



**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త** ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన నవరత్నాల రధసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు సిద్దంగా వున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పెదపట్టపుపాళెంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు కొమరగిరి రాజు, ప్రళయకావేరి భాస్కర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుణాచలం గిరిప్రదక్షిణకు తరలివెళ్లిన భక్తులు




**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త** గురుపౌర్ణమి సందర్బంగా అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులకు కావలి ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వీడ్కోలు పలికారు. ఆదివారం కావలి ఆర్టీసి బస్టాండ్ నుండి రెండు సూపర్ లగ్జరీ బస్సులలో భక్తులు తరలివెళ్లారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి యాత్ర శుభప్రదం కావాలని కోరారు. ప్రతి నెల అరుణాచలం గిరిప్రదక్షిణకు ఒక బస్సు నడుపుతుండగా గురుపౌర్ణమి రద్దీ కారణంగా మరొక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రయాణికులు కోరితే ఏ పుణ్యక్షేత్రానికైనా బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసి ప్రయాణం సురక్షితమైన ప్రయాణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ల ఏర్పాటు నామమాత్రమే - బీసీలకు ఒరిగిందేమీ లేదు





**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చాక కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తప్ప వాటి ద్వారా ఏ ఒక్క సామాజికవర్గానికి చెందిన ఒక్క కుటుంబానికి కూడా రుణం అందిన దాఖలాలే లేవని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉటంకించారు. ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కాకుపల్లి నుంచి మొదలైన యువగళం పాదయాత్రలో చింతారెడ్డిపాళెం సమీపంలో ఉన్న నారాయణ మెడికల్ వద్దకు చేరుకున్న సమయంలో లోకేష్‌కు రూరల్ నియోజకవర్గ బీసీలు వినతిపత్రం అందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీసీలు దగాకి గురైయ్యారని వినతిపత్రంలో జగన్ తమకు చేసిన మాట ఇచ్చి చేసిన మోసాల గురించి పలు అంశాలను పొందుపరచి తమ సమస్యలను లోకేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బీసీలకు చెందాల్సిన రూ.75.760 కోట్లు దారి మళ్ళించిన బీసీల ద్రోహి జగన్‌ని ధ్వజమెత్తారు. అన్యాయాలను ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తూ గొంతు నొక్కాలని చూస్తున్నాడని, రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై 26 వేలకుపైగా తప్పుడు కేసులు బనాయించాడని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి కులవృత్తులు చేసుకునే వారికి 90శాతం సబ్సిడీపై పనిముట్లు అందచేసి వారి అభ్యున్నతికి తోడ్పతానన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాలను టీడీపీ అధికారంలోకి రావడంతోనే వాటిని పునరుద్ధరించి పేద కుటుంబాల్లోని బీసీ విద్యార్థులను ఆదుకుంటానన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తానని వారిలో భరోసా కల్పించారు. పెద్దఎత్తున పరిశ్రమలు రప్పించి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని, ఉద్యోగం వచ్చేవరకు యువగళం నిధి ద్వారా యువతకు రూ.3వేలు పింఛను అందచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఘనంగా ఉత్తమ వైద్యుల అవార్డుల ప్రదానం



**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని పురమందిరంలో సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వహించిన డాక్టర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిధులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ఆర్డీఓ ఏ మాలోలా ఇన్ఫోటెక్ వైస్ ప్రెసిడెంట్ జి దేవేంద్ర, కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేరూరి ప్రదీప్‌లు విచ్చేసి డాక్టర్లకు బెస్ట్ డాక్టర్ అవార్డ్సు ప్రధానం చేసి తమ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు వరుసగా పల్మనాలజిస్టు డాక్టర్ కె పెంచలరెడ్డి, యూరాలజిస్ట్ డాక్టర్ ఎ నిశ్చలప్రసాద్, జనరల్ సర్జన్ డాక్టర్ ఎం వెంకటతరుణ్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం రఘురామయ్య, డయాబెటాలజిస్ట్ డాక్టర్ వై రాము, డెంటిస్ట్ డాక్టర్ జి దివ్యారెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మారం సుధాకర్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రాకేష్, ఆయుర్వేద వైద్య నిపుణులు శ్రీవత్సవకుమార్, తూర్పుగోదావరి జిల్లా వాస్తవ్యులు డాక్టర్ కె సత్యనారాయణలు అవార్డును స్వీకరించి ఘన సత్కారాలు పొందారు. సృజన అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రాణదాతల విశేష వైద్య సేవలకు కృతజ్ఞతాంజలిగా ఈ కార్యక్రమం జరిపామని తెలిపారు. కార్యక్రమంలో పి పవన్, బి నాగరాజు, ఐఎస్ రావు, ఎస్ మాధవి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మొదట వివిధ నృత్య శిక్షణా సంస్థలకు చెందిన నృత్య కళాకారులు అభినందించిన ప్రదర్శనలు అలరించాయి.

## బియంఆర్ జన్మదినానికి గ్యాస్‌స్టౌవ్ అందజేసిన హ్యాపీ సేవా సంస్థ



**కావలి రూరల్, జూలై 2 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం 16వ వార్డు పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్‌లో గల బిట్-2 అంగన్‌వాడీ పాఠశాలకు గ్యాస్ స్టౌవ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బీద మస్తాన్‌రావు మంచికి, సేవా కార్యక్రమాలకు మారుపేరు అని ఆయన పుట్టిన రోజు సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో గ్యాస్‌స్టౌవ్ అందించడం సంతోషంగా వుందని తెలిపారు. ఘనీబాషా కోరితే ఎవరైనా అనాధ పిల్లలకు కానీ, నిరుపేద పిల్లలకు కానీ ముగ్గురు పిల్లలకు ఉచితంగా విద్యనందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా హ్యాపీ సేవా సంస్థ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నా సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఒకటవ పట్టణ ఎస్ఐ షేక్ జమాల్‌వలి, హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, దాత కృష్ణపట్నం పోర్టులో చిరుద్యోగం చేస్తున్న శివకుమార్, సంస్థ సభ్యులు చేవూరు ప్రభయ్య, దేవరకొండ విజయ్, మారుబోయిన నాగరాజు, షేక్ చాంద్‌బాషా, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కామేశ్వరమ్మ, అంగన్‌వాడీ ఆయ పడకండ్ల నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బియంఆర్ జన్మదిన వేడుకలు



**బిట్రగుంట, జూలై 2 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలను బోగోలు మండలంలో ఘనంగా నిర్వహించారు. బియంఆర్ యువసేన షమీవుల్లా బాషా ఆధ్వర్యంలో ఆదివారం విశ్వనాథరావుపేట ఎస్సీ కాలనీలో అన్నదానం, బోగోలు టియండి క్లినిక్ డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం మాట్లాడుతూ బియంఆర్ జన్మదిన వేడుకలను షమీవుల్లా ఆధ్వర్యంలో నిర్వహించి 350 మందికి వైద్య పరీక్షలు చేయడం, మందులు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గండూరు శ్రీనివాసులు, చిలకా జానకిరామయ్య, బొంతా సునీల్, మద్దూరి శ్రీధర్, కావలి మైనార్టీ నేత నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డివో



**బిట్రగుంట, జూలై 2 ప్రభాతవార్త** బోగోలు మండలంలో అల్లిమడుగు, ముంగమూరు, బిట్రగుంట సచివాలయాలలో ఆదివారం జరిగిన జగనన్న సురక్ష సన్నాహక కార్యక్రమాన్ని కావలి డిఎల్‌డివో కనకదుర్గాభవానీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న సర్వీసులను అడిగి నూరు శాతం సర్వే ప్రకారం పూర్తి చేయాలని వాలంటీర్లను ఆదేశించారు. అల్లిమడుగు వెల్ఫేర్ అసిస్టెంట్ గైర్హాజరుపై షోకాజ్ నోటీస్, బిట్రగుంట సచివాలయంలో కేటాయించిన మండల స్థాయి అధికారి గైర్హాజరుకావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి, అమరా బచ్చు జయంతిని విజయవంతం చేయండి



**బిట్రగుంట, జూలై 2 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో ఈ నెల 3,4 తేదిల్లో నిర్వహించే గురుపౌర్ణమి, అమరా బచ్చు జయంతిని జయప్రదం చేయాలని ట్రస్ట్ ప్రతినిధి ఆనంద్‌సాగర్ పిలుపునిచ్చారు. సాయి మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు సాయిసేవకులతో పాటు గ్రామస్తులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మోటార్‌బైకు అదుపుతప్పి యువకుడుకి తీవ్రగాయాలు



**సైదాపురం జూలై 2 ప్రభాతవార్త** మండలకేంద్రమై సైదా పురంలోని షామైన్‌రోడ్డు సమీపంలో మోటార్‌బైకు అదు పుతప్పి యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు సముద్రల వారి కండ్రిక గ్రామానికి చెందిన రాకేష్ అనేయువకడు ఊటుకూరు గ్రామం నుండి సైదా పురం వస్తుండగా షామైన్ సమీంలో ఉన్న కల్వర్టు దగ్గర మోటార్‌బైకు అదుపు తప్పి కిందపడడంతో తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు 108కి సమాచారం అందిం చడంతో వెంటనే చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసు పత్రికి తరలించారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



**ఇందుకూరుపేట, జూలై 2, ప్రభాతవార్త** మండలంలోని పల్లెపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో కోర్ కమిటీ సభ్యులు గంపల మంజుల, పల్లిపాడు గ్రామ సర్పంచ్ రెడ్డిపోగు సుదాకర్ మహాత్మగాంధీ విగ్రహానికి, పొనక కనకమ్మ విగ్రహానికి షాధి వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం విద్యార్థులకు గాంధీ ఆశయాల గురించి, పొనక, కనకమ్మ స్వతంత్ర పోరాట, స్త్రీవిద్య కోసం ఆమె చేసిన కృషి గురించి విద్యార్ధులకు వివరించారు. డైట్ కాలేజీ విద్యార్దులు, స్కూల్ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## అమలు చేస్తున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల్లో అధిక శాతం కేంద్ర ప్రభుత్వానివే అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలో ఆదివారం గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలు చేస్తున్న పథకాలకు వాటి అక్షరాలు పేరు మార్చి తన పథకాలుగా చెప్పుకోవడం వైసీపీ ప్రభుత్వం యొక్క చేతకాని తనంగా తాము భావిస్తున్నామన్నారు. 2020 నుంచి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని మధ్యలో ఆపివేసి కేంద్రం ఇస్తున్న బియ్యానికి తనదిగా చెప్పుకుంటూ కనీసం ప్రధానమంత్రి బొమ్మ లేకుండా ఆటో తరలించడం ఏమనాలన్నారు. భారతీయ జనతా పార్టీ గత నాలుగు సంవత్సరాల కాలంలో మంచినీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 7750 కోట్ల రూపాయలు రాష్ట్రానికి అందించడం జరిగిందన్నారు. రాష్ట్రం లోని 259479 మంది వీధి వ్యాపారులకు 304 కోట్ల మేర రుణ సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం చేసినా ఆ పథకాలన్నీ ఈ ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే తాము ఈ కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, జనార్ధన్, మల్లికార్జున, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఊహించని అవకాశం



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బెంగుళూరుకు చెందిన ప్రముఖ డాక్టర్ మన్మోహన్‌రెడ్డి విద్యార్థులు ఊహించని విధంగా ఒక మంచి సువర్ణావకాశాన్ని వారికి కల్పించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 50 వేలను ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఇప్పటికే ఆయన బెంగుళూరుకు చెందిన లయన్స్ క్లబ్ నార్త్‌కు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఇదే పాఠశాలకు చెందిన మొబీనా సుల్తాన్ 586 మార్కులు సాధించడం పట్ల ఆ విద్యార్థినికి రూ. 50 వేలను అందజేశారు. ఈ విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకుని రానున్న పరీక్షల్లో ప్రతి విద్యార్థి పట్టుదల, పోటీతత్వాన్ని అలవరుచుకుని 590 మార్కులు సాధించాలని డాక్టర్ మన్మో హన్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. ఈ డాక్టర్ కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ప్రథమ పుత్రుడు కావడం గమనార్హం.

## లోకేష్‌బాబు యువగళం విజయవంతం చేయండి



**బుచ్చి జూలై 2 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం విజయవంతం చేయాలని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పిలుపునిచ్చా రు.బుచ్చిరెడ్డిపాళెంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావ్యతిరేఖ విధానాలపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలు ఎండగడుతు జనవరి నుండి నారా లోకేష్‌బాబు చేస్తున్న యా త్రకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని అన్నారు. 4 వందల రోజులు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర బహుశ్యా ఇంతవరకు రాష్ట్రంలో ఎవ్వరు చేసి వుండరని ఆయన ప్రశంసించారు. ఇప్పటి వరకు 18 వందల కిలోమీటర్లు పైచిలుకు నడిచారని, కోవూరు నియోజకర్గంలో 19 వందలు దాటుతాయని అందుకు మైలు రాయి కూడా వేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు నారా లోకేష్ పాదయాత్రలో చేయిచేయి కలుపు నడుస్తున్నారని అన్నారు. ప్రజల కష్టాలు విన్న ఆయన రేపు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తీసుకునే కార్యక్రమాల గురించి వివరించారు. 4 వ తేది అర్ధరాత్రి కోవూరు నియోజకవర్గంలోని పాదయాత్ర వస్తుంది సాలు చింతల వద్ద బసచేసి 5 వ తేది సాయింత్రం 3 గంటల నుండి పాదయాత్ర మొదలు అయి ఆంజనేయస్వామి గుడి, గుమ్మళ్ల దిబ్బ, పాటూరు మీదుగా దామరమడుగులోకి వచ్చి రేబాల వద్ద రాత్రికి బస చేస్తారని చెప్పారు. 6 వ తేది సాయింత్రం 4 గంటలకు బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుంది. బహిరంగ సభ అయిపోయిన తరువాత చెన్నూరురోడ్డు పార్కు సెంటర్ మీదుగా రాజుపాళెం రోడ్డులో పాదయాత్ర సాగుతుంది. రాత్రికి రాజుపాళెంలో బస చేసి 7 వ తేది మరలా పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ప్రజలందరు ఈ పాదయాత్రలో బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ జరిగే ప్రాంతం, చెల్లాయపాలెం వద్ద ఆయన బసచేసే ప్రాంతాన్ని దినేష్‌రెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య ,వింజం రామానాయుడు, తాళ్ల నరసింహస్వామి, జూగుంట పురుషోత్తమ్, బండ్ల కొండయ్య, దుగ్గిశెట్టి హరినాద్, ఇనుగూరు సుబ్బారావు, సోల్లేటి ప్రభాకర్, వల్లూరు శ్రీనివాసులు, నెల్లూరు దయాకర్‌రెడ్డి, దశరద్ , కోవూరు నియోజకవర్గ క్రిష్టయన్ సెల్ అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీనాయకులు అక్తర్, షబ్బీర్, ఖాదర్‌బాషా, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సర్వే పరిశీలన



**సైదాపురం జూలై 2 ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం తురిమెర్ల గ్రామ సచివాలయం పరిధిలో సచివాలయ సిబ్బంది ,వాలింటర్లు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని ఎంపిడిఓ మీసాల వెంకటేశ్వర్లు, ఏఓ పురుషోత్తమ్ శివకుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులపై సర్టిఫికేట్లను వారు జన్‌రెట్ చేశారు.

## బియంఆర్ జన్మదిన వేడుకలు



**అల్లూరు, జూలై 2 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన ఇస్కపల్లి గ్రామంలో ఆదివారం ఆయన అభిమానులు, వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు బీద రమేష్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఇస్కపల్లి సర్పంచ్ రంజిత కుమార్, మునిరాజా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీద రమేష్ మాట్లాడుతూ బీద మస్తాన్‌రావు స్వగ్రామంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం



**వింజమూరు, జూలై2ప్రభాతవార్త:** వింజమూరులో ఆదివారం స్థానిక ఎస్వి కన్వెన్షన్ హాల్లో నేతాజీ వికాస్ పూర్వ విద్యార్థులు 1998-2000 సమ్మేళనం అపూర్వంగా జరిగింది. నేతాజీ వికాస్ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడెక్కడో గొప్ప స్థానాల్లో ఉండి ఆదివారం అందరూ కలవడం ఆనందదాయకంగా ఉంది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు గణపం రామకృష్ణారెడ్డి, డాక్టర్ నిరంజన్, చిరుమామిళ్ళ వెంకన్న, సూరాభట్టు బాలాజీ, అశోక్‌లు సమిష్టిగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. అప్పటి ఉపాధ్యాయులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు అప్పట్లో చదువులు సాగే సమయంలో ఉన్న పరిస్థితులను నేటి పరిస్థితులను నెమరవేసుకుంటూ ఆనాడు తరగతి గదిలో చేసిన అల్లర్లను, గమ్మత్తులను , ఉపాధ్యాయుల దండనను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో పాలుపంచుకున్నారు. ఉపాధ్యాయులు కూడా తమ వద్ద చదివిన విద్యార్థులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉండడాన్ని చూసి తమకు ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఆనాటి చదువులు ఈనాటి చదువులతో పోలుస్తూ నాటి గుణగణాలువివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. పూర్వ విద్యార్థులు తమ తమ అనుభవాల గురించి , ప్రస్తుతం చేస్తున్న పనులు గురించి తెలిపారు. ఎక్కువ శాతం మంది దేశ, విదేశాల్లో స్థిరపడి ఉండడం ఈకార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థి దశలోని జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉత్సాహంగా సాగారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు యల్లాల రఘురామిరెడ్డి, యల్లాల మాల్యాద్రి, ప్రభాకర్‌నాయుడు, ప్రసాద్, కొండారెడ్డి, శేషయ్య, ప్రభాకర్‌రెడ్డి, మీరా మొహిద్దీన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన ఇనగనూరి



**వింజమూరు, జూలై2ప్రభాతవార్త:** ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం వింజమూరుఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి బ్రాహ్మణపల్లిలోని మేకపాటి స్వగృహంలో కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా ఉదయగిరిలో జరిగే భారీ బహిరంగ సభకు వింజమూరు మండలం నుండి భారీ ఎత్తున జనసమీకరణ చేసి కార్యక్రమానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని రాజగోపాల్‌రెడ్డి ఇనగనూరికి సూచించారు. వింజమూరు పట్టణంలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు , అభిమానులకు అందుబాటులో ఉండేందుకు వింజమూరు పట్టణంలో ఒక గెస్ట్ హౌస్‌ను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో యల్లాల వెంకటేశ్వర్లురెడ్డి, రేవనూరు భాస్కర్‌రెడ్డి, గున్నం కృష్ణారెడ్డి, రేవనూరి రమణారెడ్డి , రేవనూరి చినకొండారెడ్డి ,యల్లాల రమణారెడ్డి ,ఎగ్గోని వెంకటకృష్ణారెడ్డి, శనివారపు రమేష్‌రెడ్డి, రేవనూరి శ్రీనివాసులురెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోర్లవారిపాళెంలో పొంగళ్ల కార్యక్రమంలో మాలేపాటి



**కావలి రూరల్, జూలై 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మోర్లవారిపాళెం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. అందరిని ఆప్యాయంగా మాలేపాటి పలకరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ వేలం నేడు

**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 3వ తేది సోమవారం టీవీఎస్ రైడర్ మోటార్ సైకిల్‌ను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ సీఐ ఆర్. నరహరి తెలిపారు. ఈ మోటార్ సైకిల్ ధర ప్రభుత్వం 47 వేలుగా గుర్తించిందని, బహిరంగ వేలంలో పాల్గొనేవారు 3వ తేది ఉదయం 10.30 గంటలకు కోవూరు ఎస్ఈబీ స్టేషన్‌లో జరిగే బహిరంగ వేలంలో 10 శాతం దరావత్తు చెల్లించి పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## బుచ్చి వాసవీ క్లబ్ సేవలు ప్రశంసనీయం




**బుచ్చి జూలై 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ సేవలు ప్రశంసనీయమని ఇంటర్‌నే షనల్ జాయింట్ సెక్రటరీ పొట్టి హనుమంతరావు, ఇంటర్‌నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సిహెచ్ వెంకట స్వామి, రీజియన్ చైర్మన్ వరప్రసాద్, జోన్ చైర్మన్ ఎం సత్యానారాయణ ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలో వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ వారి ఆదేశానుసారం జరిగి డాన్‌టు డస్క్ ( సూర్యదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవాకార్యక్రమాలు) చేయడంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో అతిధులు బుచ్చి వాసవీక్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. బుచ్చి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కారంశెట్టి ప్రసాద్‌ని, సెక్రటరీ గాదంశెట్టి శ్రీనివాసులును, ట్రెజరర్ మాలేపాటి రవికుమార్‌ని, ముఖ్య సల హాదారులు చార్టెడ్ ప్రెసిడెంట్ ,గౌరవాద్యక్షులు తిరివీధి రాధాకృష్ణయ్య వారు అభినందిం చారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఆర్యవైశ్యనాయకులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు ఆర్యవైశ్యులు రాజ కీయాలలో రాణించాలని ఆయన సూచించారు. భారతదేశంలో నే కాక ప్రపంచ వ్యాప్తంగా దానధర్మాలు చేసే విషయంలో ఆర్యవైశ్యులు ముందున్నారని ఆయన ప్రశంసించారు. అనంతరం గుబ్బా రామయ్య జ్ఞాపకార్ధం గుబ్బా మల్లికార్జున-నాగలక్ష్మీ దంపతులు మున్సిపల్ సిబ్బందికి చీరలు బహుకరించారు. అలాగే సిమెంట్ బల్లను కూడా బహుకరించారు. జొన్నలగడ్డ నరసింహారావు పేద మహిళలకు చీరలు పంపీణి చేశా రు. ఈకార్యక్రమంలో రైతును సన్మానించారు. పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేశారు. రిటైడ్ నాయిక్ దర్శి శ్రీనివాసులు (యల్లాయపాళెం) వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఇనుగూరు బాలయ్య, పాస్టు ప్రెసిడెంట్ సొల్లేటి ప్రభాకర్, పాస్టు ఉపాధ్యాక్షులు బచ్చు సుబ్బారావు, కనిగెల్పుల ఆనందరావు, సివిఆర్, గుబ్బా సురేష్, యిమ్మడిశెట్టి గోవిందయ్య, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాటను గాలికి వదిలేసిన విద్యుత్ శాఖ అధికారులు



**విడవలూరు, జూలై 2, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ఇటీవల జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు సమస్యలపై స్తానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అడిగి తెలుసుకోగా అరుధంతి వాడ కాలనీలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. మరో చోటికి మార్చండి సార్ అని కాలనీ వాసులు కోరగా.. ఎమ్మెల్యే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు వెంటనే విద్యుత్ స్తంభాన్ని మరోచోటకి మార్చాలని ఆదేశాలు జారీ చేసినా కూడా ఇప్పటి వరకు విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని స్తానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో అక్కడ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. వర్షం వస్తుందంటే వీచే గాలులకు ఎక్కడ విద్యుత్ స్తంభం ప్రమాదానికి గురై ఎటువంటి నష్టాన్ని మిగుల్చుతుందోనని నిత్యం అక్కడ ప్రజలు ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఎమ్మెల్యే చెప్పిన మాటలను నెరవేరుస్తారా లేక గాలికి వదిలేస్తారా అనేవి వేచి చూస్తామని ప్రజలు అనుకుంటున్నారు.

## మురికి కూపంలా మారిన తహశీల్దార్ కార్యాలయం..!



**విడవలూరు, జూలై 2, ప్రభాతవార్త** స్తానిక తహశీల్దార్ కార్యాలయం దుర్వాసనతో ప్రజలు ముక్కులు మూసుకునేలా మురికి కూపంలా మారిపోయింది. స్తానిక ఎంపీడీఓ, పోలీసు కార్యాలయాలకు ప్రహరి నిర్మాణం ఉంది. కాని అందరి పొలాలకు, స్థలాలకు హద్దులు చూపించి శాశ్వతంగా హక్కు పత్రాలు పొందుపరిచే విధంగా సర్వేలు చేసి విస్తరణం చూపించడం మరి తహశీల్దార్ కార్యాలయంకు ఎందుకు హద్దులు లేవు.. ఎందుకు ప్రహరి గోడ నిర్మాణం చేయలేకపోతున్నారని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. తహశీల్దార్ కార్యాలయం నిర్మాణం 1985లో జరిగింది. అయితే అప్పటి నుంచి ప్రహరి గోడ నిర్మాణం చేయకపోవడం మాట్లాడుకుంటున్నారు. ఈ సమస్య గత ఎనిమిది ఏళ్ల నుంచి జరుగుతున్నా కూడా ఏ అధికారి కూడా రావడం వెళ్ళడం జరుగుతుంది తప్ప ప్రహరి గోడ నిర్మాణ సమస్యపై ఏ తహశీల్దార్ కూడా పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. జిల్లా అధికారులైనా ఇకనైనా స్పందించి తహశీల్దార్ కార్యాలయం ప్రహరి నిర్మాణం కొరకు చొరువ చూపాలని స్తానిక ప్రజలు కోరుతున్నారు.

## అంబరాన్నంటిన బియంఆర్ జన్మదినోత్సవ సంబరాలు



**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదినోత్సవ వేడుకలు బియంఆర్ అభిమాని, మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ ఆధ్వర్యంలో కావలి ఆర్టీసి సెంటర్‌లో అంబరాన్నంటాయి. భారీ బాణాసంచా వెలుగుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బియంఆర్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారీగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్బంగా బీద మస్తాన్‌రావు చేసిన సేవలు కొనియాడారు. బియంఆర్ అభిమానులు నువ్వశెట్టి జనేష్, ఎస్.కె.ఖాదర్‌బాషా, ప్రళయ కావేరి భాస్కర్, గోళ్ళ మురళి, జానిబాషా, రషీద్, శివాజీ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 7న



**కావలి, జులై 2 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 7వ తేది కావలి నియోజకవర్గంలో ప్రవేశిస్తుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం కావలి పట్టణ, మండల టిడిపి నాయకుల, కార్యకర్తల సమీక్షా సమావేశాలు జరిగాయి. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతిష్టాకరంగా తీసుకోవాలన్నారు. యువగళం పాదయాత్రపై చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయన చర్చించారు. పార్టీ శ్రేణుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నేతలు ఏగూరి చంద్రశేఖర్, మొగిలి కల్లయ్య, దావులూరి దేవకుమార్ మాదిగ, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, ఆవుల రామకృష్ణ, మక్కి శ్రీహరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సేవలు నిరుపమానం



**కావలి, జులై 2 ప్రభాతవార్త** కావలి మాజీ శాసనసభ్యులు, బియంఆర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత, ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సేవలు నిరుపమానమని పలువురు ప్రముఖులు కొనియాడారు. కావలి పట్టణ 36వ వార్డు చెరువుకట్ట గిరిజన సంఘంలో బీద అత్యంత అభిమాని గోళ్ళ మురళి ఆధ్వర్యంలో ఆదివారం బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బీద జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. సేవా కార్యక్రమాలలో బీద మస్తాన్‌రావు ముందుంటారన్నారు. ఎన్నో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లు, కంటి వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. ఎంతో మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారన్నారు. కంటి అద్దాలు, మందులు ఇచ్చారన్నారు. నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చి ఎంతో మందికి జీవనోపాధి కల్పించారన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు, ఆనందయ్య మందులు కూడా పంపిణీ చేశారన్నారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలను ఆదుకుంటున్నారన్నారు. పేద గిరిజనులకు చీరలు పంపిణీ చేశారు. భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ మురళి యాదవ్, అయ్యపరాజు,ఎస్.కె.ఖాదర్‌బాషా, సుధాకర్, మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, జెన్ని, గాదంశెట్టి వేణుగోపాల్,సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, పాదర్తి నాగరాజు, జాని, ఎస్.కె.ఖలీల్,తాళ్ళపాళెం సత్యనారాయణ,సురే శ్రీనివాసులరెడ్డి, బియంఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో యువత భారీగా చేరిక



**నెల్లూరు,జులై2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక 6వ డివిజన్, 33వ డివిజన్‌లకు చెందిన యువత పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరారు. ఆదివారం స్ధానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు నూతనంగా పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు 6వ డివిజన్‌కు చెందిన రాములు, 33వ డివిజన్‌కు చెందిన షేక్.లాలూలు వారి మిత్ర బృందంతో తమ పార్టీలో చేరటం సంతోషంగా ఉందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తమ పార్టీ సిద్దాంతాలు, విధి విదానాలపై మక్కువతో యువత పెద్ద సంఖ్యలో చేరటం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని అందరూ ఆదరించాలని కోరారు. నాలుగేళ్ల వైకాపా పాలనలో ప్రజలు నరకాన్ని చవిచుస్తున్నారని, నిత్యావసరాలు, కరెంటు చార్జీల పెంపుతో సామాన్యులు అల్లాడిపోతున్నారన్నారు. ప్రశాంతంగ ఉన్న రాష్ట్రం క్రైమ్‌కి క్యాపిటల్‌గా మారిందని అభివర్ణించారు. కిలో టమెటా రూ.120 ఉన్నా ధరలను అదుపుచేయటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే అవార్డును అందుకున్న బిందుమీనన్



**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం** వైద్యుల దినోత్సవం సందర్భంగా నగరంలోని అపోలో ఆసుపత్రిలోని న్యూరాలజిస్టు డాక్టర్ బిందుమీనన్ జూలై 1న భారత కమ్యూనికేషన్ల శాఖామంత్రి దేవుసిన్హా జెసింగ్ భాయ్ చౌహాన్, డాక్టర్ శరద్‌అగర్వాల్, జాతీయ ఐఎంఏ, డాక్టర్స్ డే ఆవార్డు 2023ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని అపోలో ఆసుపత్రిలో ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. బిందుమీనన్ మాట్లాడుతూ న్యూఢిల్లీ సమాజసేవ కోసం ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తనను గుర్తించి ఈ అవార్డును అందచేసినట్లు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 4లక్షల మంది డాక్టర్లను కలిగి ఉందని, అందులో 26మంది వైద్యులు దేశం మొత్తం నుండి ఈ అవార్డులను అందుకున్నారన్నారు. సమాజంలో రోగులకు, వైద్య రంగానికి అసాధారణమైన అంకితభావం, నిబద్ధతను ప్రదర్శించిన, ఇతరులకు స్ఫూర్తినిచ్చిన వైద్యులను గుర్తించి జాతీయ వైద్యుల దినోత్సవ అవార్టులను అందిస్తాదన్నారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన పేరును సిఫార్స్ చేయడంలో కీలకపాత్రను పోషించిన నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఐఎంఏ నెల్లూరు మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి అశోక్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఫణిధర్‌కి బిందుమీనన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేద పిల్లల మధ్య బీద జన్మదిన వేడుకలు



**కావలి, జులై 2 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో సంయుక్త సేవా సంస్ధ కార్యాలయంలో పేద పిల్లల మధ్య రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంయుక్త నృత్య కళానిలయం నృత్య శిక్షణా కళాకారిణి గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో బీద జన్మదిన వేడుకల కేక్‌ను కట్ చేశారు. ఈ సంస్థ సంరక్షణలో వున్న పేద పిల్లలకు కేక్‌ను అందజేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత గంధం ప్రసన్నాంజనేయులు, సంయుక్త గౌరవ సభ్యులు యం.వి.యన్.ప్రసాదరావు, గంగపట్నం లిఖిత, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు. బీద మస్తాన్‌రావు సేవల్ని కొనియాడారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## అంగరంగ వైభవంగా అంకమ్మ తల్లి ఉత్సవం



**విడవలూరు, జూలై 2, ప్రభాతవార్త** విడవలూరు కోర్కెలు తీర్చే తల్లి శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం అత్యంత వైభవంగా పరుపుపళ్లెం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పాలాభిషేకం అర్చనలు చేశారు. సాయంత్రం పూల అలంకరణ, రాత్రి విద్యుత్ అలంకరణ, మట్టి ఉప్పుతో శ్రీ అంకమ్మ తల్లి బొమ్మను ఆలయ సేవకులు అత్యంత నియమాలతో చేశారు. అంకమ్మ తల్లి తిరునాళ్ల ఉత్స వంలో భాగంగా భక్తులు ఇతర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాంస్కృతిక కా ర్యక్రమాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ అమ్మవారి వీధి వీధిన భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ కర్తలుగా పాశం అమర్నాథ్‌రెడ్డి, కాకు మధుసూదన్ యాదవ్ కుటుంబ సభ్యులు వ్యవహారించారు. ఆలయ సేవకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి

**చేజర్ల, జులై2ప్రభాతవార్త:** చేజర్ల మండలం గాలిపాళెం వైకుంతదామంలో గురుపౌర్ణమికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆశ్రమ పీఠాధిపతి సద్గురు శ్రీహరి చినవెంకయ్యస్వామి పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సత్యనారాయణవ్రతం, పల్లకి సేవ, శ్రీహరి స్వామి పాదపూజ, వెంకయ్యస్వామి వాడిన వివిధరకాల వస్తువులను భక్తులకు ప్రదర్శనలో ఉంచుతారు. భజనలు, విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ పేర్కొంది.

## బుచ్చి వాసవీ క్లబ్‌కి బంగారు పతకాలు




**బుచ్చి జులై 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వాసవీక్లబ్‌కి వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ వారు మూడు బంగారు పతాలు బహుకరించారు. ఇంటర్‌నేషనల్ జాయింట్ సెక్రటరీ పొట్టి హనుమంతరావు, ఇంటర్‌నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సిహెచ్ వెంకటస్వామి,రీజియన్ చైర్మన్ వరప్రసాద్, కో ఆర్డినేటర్ చందా వెంకటస్వామి, జోన్ చైర్మన్ ఎం సత్యనారాయణ ,గౌరవాద్యక్షులు తిరివీధి రాధాకృష్ణయ్య ఈ బంగారు పతకాలు అందజేశారు.బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలో వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ వారి ఆదేశానుసారం జరిగి డాన్‌టు డస్క్ ( సూర్యదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవాకార్యక్రమాలు) చేయడంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో అతిధులు బుచ్చి వాసవీక్లబ్ చేస్తున్న సేవలను కొనియాడుతు బుచ్చి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కారంశెట్టి ప్రసాద్‌ని, సెక్రటరీ గాదంశెట్టి శ్రీనివాసులును, ట్రెజరర్ మాలేపాటి రవికుమార్‌నికి బంగారు పతకాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఇనుగూరు బాలయ్య, పాస్టు ప్రెసిడెంట్ సొల్లేటి ప్రభాకర్,పాస్టు ఉపాధ్యాక్షులు బచ్చు సుబ్బారా వు,కనిగె ల్పులఆనందరావు, సివిఆర్,గుబ్బా సురేష్, యిమ్మడిశెట్టి గోవిందయ్య, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## క్రైస్తవ మందిరంలో పండ్లు, రొట్టెలు పంపిణీ



విడవలూరు, జూలై 2, ప్రభాతవార్త మండల కేంద్రమైన జానేపేటలోని రక్షణ సైన్యం సంఘంలో ఆదివారం వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. రక్షణ సైన్య సంఘం ఇండియాలో ఏర్పాటుచేసి 158 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సంఘ కాపరి మేజర్ డి.ప్రభాకరరావు రక్షణ సైన్యం జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగా చర్చిలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. మేజర్ డి.మేరీశాంతికుమారి మాట్లాడుతూ రక్షణ సైన్యం సంఘం భారదేశంలో ఎనలేని సేవలను అందిస్తుందన్నారు. వికలాంగులకు, అనాధలకు, నిరుపేదలకు రక్షణ సేవ సంఘం అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి సేవలో పారిశ్రామిక వేత్త ధనుంజయరెడ్డి



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని ప్రముఖ పారి శ్రామికవేత్త కొడవలూరు ధనుంజయరెడ్డి ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్బంగా జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,దేవస్దాన సహాయకమీషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఆయనకు ప్రత్యేక పూజలు చేయించారు.అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవార్ల శేషవస్త్రం,తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## సర్వేపల్లి రైల్వే గేట్‌తో ప్రజలు ఇబ్బందులు



**వెంకటాచలం జూలై 2 ప్రభాతవార్త:**సర్వేపల్లి రైల్వే కారణంగా చాల ప్రయాకుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్ని సార్లు అదికారులకు ఆర్జీలు ఇచ్చన పట్టించుకోవటం లేదని సర్వేపల్లి జనసేన పార్టీ నాయకులు బోబ్బేపల్లి సురేష్‌నాయడు డిమాండ్ చేశారు.నెల రోజులుగా గేట్ మరమ్మత్తులకు గురైతే ఇప్పటి వరకు పట్టించుకోక పోవటం దారుణమన్నారు.దాదాపు 20 గ్రామాలు ప్రజలు గేట్ దారి గుండా వెళ్లాన్ని తిక్కవరప్పాడు మీదగా వెళ్లాలంటే రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అదికారులు స్పదించి గేట్‌ను మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకోని రావలని తెలిపారు.లేని పక్షంలో జనసేన పార్టీ ఆద్వర్యంలో నెల్లూరు రైల్వే స్టేషన్ ముందు అందోళన చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రములో పిన్నిశెట్టి మల్లికార్జున ఖాజా శ్రీహరి చెంచయ్య సునీల్ తదితరులు పాల్గోన్నారు.

## మాముడూరులో ఉచిత వైద్య శిబిరం

**చేజర్ల, జులై2 ప్రభాతవార్త:** చేజర్ల మండలం మాముడూరులో వసంతలక్ష్మిచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రవికుమార్ ఆసుపత్రి వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని వైద్యపరిక్షలు నిర్వహించారు. గర్భకోశవ్యాధులు, జనరల్, చిన్నపిల్లల విభాగాలకు సంబంధించిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్యపరిక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రవికుమార్ ఆసుపత్రి వైద్యబృందం, వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు .